క్లుప్తంగా

హోంగార్డు కుమారుడికి చెక్కు అందజేత



నితిన్‌సాయికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ

సూర్యాపేట : జిల్లాలో హోంగార్డుగా పనిచేస్తున్న ఆంజనేయచారి కుమారుడు నితిన్ సాయి పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. అందుకు గాను బుధవారం స్థానిక కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే పోలీసుశాఖ మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కును విద్యార్థికి అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నర్సింహా, హోంగార్డు ఆంజనేయచారి పాల్గొన్నారు.

5శాతం రాయితీపై ఇంటి పన్ను వసూలు

సూర్యాపేట : ప్రభుత్వం ఏప్రిల్ 30లోపు ఇంటి పన్ను చెల్లించిన వారికి 5శాతం రాయితీ ఇవ్వడంతో సూర్యాపేట మున్సిపాలిటీలో రూ.4కోట్ల 97లక్షలు వసూలైనట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. 2023–24ఆర్థిక సంవత్సరం 5శాతం రాయితీపై గృహ యజమానుల నుంచి రూ.4కోట్ల 42లక్షలు వసూలు చేశామన్నారు. గతంతో అదనంగా రూ.55లక్షలు వసూలు చేశామన్నారు. వసూలుకు కృషి చేసిన బిల్లు కలెక్టర్, రెవెన్యూ సిబ్బందిని అభినందించారు. ఇంటి పన్ను బకాయి ఉన్న వారు వెంటనే పన్ను చెల్లించాలని లేకుంటే నూటికి రూ.2ల చొప్పున అపరాధ రుసుము చెల్లించాలన్నారు.

నాగారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శ్రీనివాస్



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్

నాగారం : మండల నూతన ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ధార శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం మండల ఎంపీడీఓగా పనిచేసిన గాలి శోభారాణి ఉద్యోగ విరమణ పొందడంతో ఆమె స్థానంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కృష్ణారెడ్డిని గెలిపించాలి

సూర్యాపేట : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఉయ్యాల రవిమూర్తి, నవీన్, జానయ్య, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం



అంజయ్యను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రతి ఉద్యోగికి బదిలీ, ఉద్యోగ విరమణ సహజమని మండల వైద్యాధికారి మల్లెల వందన అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న బొబ్బల అంజయ్య బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా అంజయ్య దంపతులను వైద్యసిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, డాక్టర్ పద్మావతి, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ ఉపేందర్

అర్వపల్లి : మండల పరిధిలోని కోమటిపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఏపీఓ చిలుక ఉపేందర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. కూలీలు కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 చెల్లించనున్నట్లు తెలిపారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉదయం వేళల్లోనే పనులు ముగించుకోవాలని సూచించారు. ఎండల దృష్ట్యా నీటి, నీడ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ పరుశరాములు, కూలీలు పాల్గొన్నారు.

చిరంజీవికి నివాళి

సూర్యాపేట : మండల పరిధిలోని బాలెంల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు శివరాత్రి చిరంజీవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం అతడి మృతదేహాన్ని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వెంకటాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి చిత్రపటానికి నివాళులర్పించారు.

వాడవాడలా మేడే వేడుకలు

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని (మేడే) బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల ఆధ్వర్యంలో కార్మికులు సంఘం జెండాలను ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటుకున్నారు. కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట : సీపీఐ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న వెంకటేశ్వర్లు



సూర్యాపేట : మేడే వేడుకల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు



చివ్వెంల(సూర్యాపేట)లో సీపీఐ నాయకులు



ఆత్మకూరు (ఎస్) : తుమ్మల పెన్‌పహాడ్‌లో..



తుంగతుర్తి : సీపీఎం ఆధ్వర్యంలో..



పెన్‌పహాడ్ : ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..



అర్వపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో..



సూర్యాపేటటౌన్ : యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



నూతనకల్ : చిల్పకుంట్లలో సీపీఎం ఆధ్వర్యంలో..



నాగారం : భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో..



నాగారం : న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..



సూర్యాపేట : న్యూడెమోక్రసీ కార్యాలయంలో..



అర్వపల్లిలో ఎలక్ట్రికల్ వర్కర్స్ ఆధ్వర్యంలో..



మద్దిరాలలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



తిరుమలగిరిలో మే డే ఉత్సవాల్లో పాల్గొన్న కార్మికులు



సూర్యాపేట : జెండా ఆవిష్కరిస్తున్న కొత్తపల్లి శివకుమార్



నాగారం : పసునూర్‌లో..



తిరుమలగిరిలో..



నూతనకల్ : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



తుంగతుర్తిలో వెంపటిలో..

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

భానుపురి (సూర్యాపేట) : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబుమాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే దళితులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నల్లగొండ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి తమ సంఘం మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, జానయ్య, రమేష్, ఉపేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని గెలిపించాలి

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొంగరి లింగస్వామిని గెలిపించాలని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకుడు దాసరి బాలస్వామి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదల పక్షాన పోరాడేది డీఎస్పీయేనని అన్నారు.

టీషర్టుల పంపిణీ

అర్వపల్లి : మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బింగి లింగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు బింగి కృష్ణమూర్తి, రమేష్ బుధవారం గ్రామంలో వివిధ రంగాల కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు, హమాలీలు, భవన నిర్మాణ, గ్రామపంచాయతీ కార్మికులు, రైతులు 250మందికి రూ.45వేల విలువ చేసే టీషర్ట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు బొబ్బలి లింగమల్లు, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, గుడపల్లి మధుకర్‌రెడ్డి, గుడిపల్లి సోమిరెడ్డి, సోమయ్య, శిగ నసీర్‌గౌడ్, నోముల నరేష్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అర్వపల్లి : మండల పరిధిలోని సూర్యానాయక్‌తండాలో బుధవారం అమ్మ ఒడి చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేస్తమా యూత్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొమ్మాల ఎంపీటీసీ బానోతు బిక్కునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో కిషన్‌నాయక్, రమేష్, నర్సింహ, జామ్లా, వెంకన్న, ఫౌండేషన్ అధ్యక్షుడు సాయిబాలాజీ, సైదులు, నాగులు, లింగస్వామి, రాజ్‌కుమార్, సంతోష్, వెంకటేష్, సు మన్, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

నూతనకల్ : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు కోరారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సెక్టార్ అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మంచినీటి, నీడ సౌకర్యం కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ, సెక్టార్ అధికారులు, నాయబ్ తహసీల్దార్, ఆర్‌ఐ ప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.

దేశ లౌకిక ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రమాదకరం



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మార్జున్

భానుపురి (సూర్యాపేట) : భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రమాదకరమని తెలంగాణ జన సమితి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన మోదీ ప్రజలకు హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. జీఎస్టీని తీసుకొచ్చి పన్నుల పేరుతో చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోని లక్షల ఉద్యోగులను వీఆర్‌ఎస్ పేరుతో తొలగించిందన్నారు. సమావేశంలో కిరణ్, కృష్ణారెడ్డి, గోపి, సుమన్‌నాయక్, మధుసూదన్‌రెడ్డి, జాటోత్ శ్రీను, సుదీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



చీదెళ్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ రామచందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల, తంగెళ్లగూడెం, చెట్లముకుందాపురం, చినసీతారాంతండా గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కన్నీళ్లు మిగిల్చారు తప్ప వారి కష్టాలను తీర్చలేదని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి చెందింది కేసీఆర్‌తోనేనని, రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, పరెడ్డి సీతారాంరెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, పాదిల నాగార్జున, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, ధర్మయ్య, కీర్తి వెంకట్రావుగౌడ్, సొంటి శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం జాజిరెడ్డిగూడెంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాల గురించి కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగించారు. అలాగే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, నర్సింగ కృష్ణమూర్తి, నోముల నరేష్, ఆకారపు శ్రీనివాస్, బాబూరావ్, యాదయ్య, నాగరాజు, ఖాజ, యాదగిరి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మయుద్ధం పోస్టర్ల ఆవిష్కరణ

నాగారం : మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ధర్మయుద్ధం పోస్టర్లను బుధవారం డీఎస్పీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మాట్లాడుతూ.. ధర్మ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కొంగరి లింగస్వామి చెప్పుల గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయరామరాజు, పేరాల శ్రీనివాస్, పెద్దశ్రీనివాస్ పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



తుంగతుర్తి : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



తిరుమలగిరి (తుంగతుర్తి) : కిశోర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ కరుణాకర్

తుంగతుర్తి : పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్నిరంగాల్లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అభివృద్ధి చేస్తే, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల్లోనే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అన్నిరంగాల్లో ఆగమాగం చేశారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 3న మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేశానని అన్నారు. తాను ఓడినా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. 2028లో నియోజకవర్గ పునర్విభజనలో ఎలాంటి మార్పులు జరిగినా తాను కచ్చితంగా తుంగతుర్తి నుంచి పోటీ చేస్తానని, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు రాములుగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు దొంగరి శ్రీనివాస్, దుర్గయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులదే విజయమని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని మామిడాల గ్రామ మాజీ సర్పంచ్ బెడిదె కరుణాకర్ కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, దూపటి రవీందర్, భానోతు యాకూబ్‌నాయక్, బందు రాము, మాజీ సర్పంచ్ యాకయ్య, వెంకటరాజ్యం, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని సరస్వతీ విద్యానిలయంలో 1990–91 పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల బుధవారం జిల్లా కేంద్రంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. స్నేహితులంతా కలుసుకోవడంతో వారంతా తమ మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో గురువులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఐతబోయిన లింగయ్య మృతికి పలువురి సంతాపం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన గీత కార్మిక సంఘం సీనియర్ నాయకుడు ఐతబోయిన లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం లింగయ్య దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్ రెడ్డి వేర్వేరుగా హాజరై మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట వివిధ పార్టీల నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ధనియాకుల సత్యనారాయణ, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల వేణారెడ్డి, తూముల సురేష్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్‌ఎస్ నాయకులను చేర్చుకొని నిజమైన కార్యకర్తలకు అన్యాయం చేయవద్దని కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఉప్పుల పాపయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కారింగుల రాజు అధిష్టానాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పది సంవత్సరాలు అధికారం చెలాయించిన బీఆర్‌ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన మూడు నెలలకే కాంగ్రెస్‌లోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు నాయకులను చేర్చుకోకుండా బీఆర్‌ఎస్ సానుభూతి పరులను చేర్చుకోవాలని వారు కోరారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొడ్డు సైదులు, కాస శంకర్, అనంతుల మధు, రఘు, మల్లేష్, రవీందర్, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు